13356

శ్రీరస్తు

శుభమస్తు.

శ్రీశంకరనామప్రథమద్వితీయశతకములను

చించి శ్రీమద్రామాయణబాలకాండమునందుఁగల

దార్థంబిశతకంబులవలనఁదెలియునటుల

శ్రీచంద్రమౌళీశ్వరపదారవిందసేవానిరతుండగు

నేమండ్రమహాదేవకవిచే రచింపఁబడి

శ్రీలేగలగొండ వేంకటాచల

నామకవిచేఁబరిష్కరింపఁబడి

శ్రీసత్సరస్వతీనిలయముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

నెల్లూరు.

1893.

శ్రీరస్తు.

శ్రీసీతాపరిణయము.

శంకరనామము.

ప్రథమశతకప్రారంభము.

శ్లోకము॥ వందేశంభుముమాపతిం సురగురుంవందేజగత్కారణం । వందేపన్నగభూషణంమృగధరంవందేపశూనాంపతిం । వందేసూర్యశశాంకవహ్నినయనం వందేముకుందప్రియం । వందేభక్తజనాశ్రయాంచవరదం వందేశివంశంకరం॥

శ్రీగౌరిప్రాణేశ్వరా।భక్తజన।చిత్తసరసిజభాస్కరా। ఆగమాంతర్విహార। కరుణించు । మఖలేశశివశంకరా॥౧॥ దేవదేవమహేశ్వర, మహాను । భావభావజవిదార।సేవకుండనుభవహర।ననుఁబ్రోవు ।క్షేమంకరాశంకరా॥౨॥ ముందుగణనాథుమదిని।దలఁచియర । విందగర్భునిరాణిని పొందుగానేభజించి । కృతిసేయఁ। బూనితినిశివశంకరా ॥౩॥ ఇలువేల్పుమైవెలసిన । శ్రీవేంక।టేశ్వరునిమనసులోన।నిలిపిసంస్మరియించును । నైకొనుము ।నిటలాక్షశివశంకరా॥ ౪ ॥ వ్యాసవాల్మీకశుకుల । శ్రీకాళి।దాసబాణమ

యూరులు! నేనపాస్మరియింతును । జగదీశ। వాసవార్చిత
శంకరా॥ ౫ ॥ నన్నపార్యునితిక్కన । పోతన్న । కున్నము
స్తుత్యులజేసి; విన్నంత తెలిసినంత । వచియింతు । సన్ను
తామరశంకరా ॥౬॥ వనజసంభవకులజుండ । వెనమంత్రి।
వంశవారిధిచంద్రుండు। ఘనుండకౌశికగోత్రుండు। మహాదేవ।
కవి[illegible] డశివశంకరా॥ ౭ ॥ బ్రాహ్మ్యోపవేశుడైన। యజ్జ
నుని; పాత్రునకు శుకుండని మెరా । మాయజ్ఞగ్రంధసరణివి
నుపింతు । శ్రేయముగననె శంకరా ॥౮॥ వినపించండోడగా
నప్పుడు । భువిలోన। విఖ్యాతమై వెలసిన। ఘనయోధులకసా
ధ్యమా । యయోధ్య। గణుతికెక్కనుశంకరా ॥ ౯॥ అచ
టవిప్రులుబ్రహ్మను। మెచ్చర । యాగమాంతార్థములమహి
మ । అచటిరాజులుభార్గవుం । గెల్వగల । సాహవంబుసే
శంకరా॥౧౦॥ అచటగల్గుకిరాటులు । యక్షేశు । నపహా
సించినమేటులు । అచటిశూద్రులుహాలధరుం। డారాము।
నైన మెచ్చరుశంకరా ॥౧౧॥ రంభోర్వశీయాదిగ। దేవవే।
శ్యాంబురుహనేత్రలచటి । యంబుజాస్యలవేశ్యలం। బోలరే
ట। ముఖిలేశశివశంకరా ॥౧౨॥ గోపురాట్టాలకములు । న
వరత్న। కుడ్యములు । మణిరచితమై। దీపించుమంటపములు।
శిఖరముల్। తేజరిల్లును శంకరా ॥౧౩॥ చంద్రకాంతవిరాజ
మై। బెంపొందు । చంద్రశాలోత్కీర్ణమై । యింద్రనీలపు
గవాక్ష। వితతులిం । పొందచుండును శంకరా ॥ ౧౪॥ మా

ణిక్యమరకతముల। చేనొప్పు। మంజుల ద్వారములును। నా తె
హానవకవాట। రోచులుసూ। నాదసంభృతశంకరా ॥౧౫॥
విద్రుమ స్తంభములును। వైదూర్య। వితతినొప్పెడు గేహా
ముల్। సద్రత్నఖచితమైన। ప్రాకార। సముదయం
బునుశంకరా॥ ౧౬ ॥ రంగలరనవమౌక్తికా। వళినొప్పు।
రంగవల్లులుగ్గలియు। శృంగారమౌకిళలచే। వీధులు చెలంగ
యుండునుశంకరా ॥౧౭॥ చక్రవాళాద్రిబూచి। భ్రమియిం
చ। జాలుకోటలుగొప్పతై। నకాళిలయంబునెపుడు। క్షే
యంబు। నవ్వుపరచునుశంకరా ॥౧౮॥ వారణంబులుహ
యములు। రథములును। శూరాగ్రహోదగ్రులౌ। వీరభట
వర్గంబులు। గలరుయ। వ్వీటియందునశంకరా॥ ౧౯॥
ఆపురాధీశుండైన। దశరథ। క్ష్మాపాలునకుముగ్వురు। రూప
యుతులౌభార్యలు। పతిభక్తి। ప్రాపకలుశివశంకరా॥౨౦
ఆరామలనుగూడుక। దశరథుం। డారాజ్యమేలుచుండె।
వారాశిగంభీరుండై। సద్ధర్మ। వైఖరినిశివశంకరా ॥౨౧॥
అనఘవర్తనరాజ్యము। న్నేలుచు। న్నంతబహుకాలమున
కు। తనయులనుజనియించని। కతమునను। తాగుందు
నెనశంకరా॥ ౨౨॥ సుతులులేకున్నవారి। కెల్లసద్గతులు
లేవని వేదముల్। సతతంబు ఘోషించును। గానసంతృత
కాంక్షశివశంకరా ॥౨౩॥ ఈపిధంబునవగచుచు। మదిలో
న। దేవదేవునిదలంచుచు। శ్రీవల్లభాయటంచు। రసికలుం

డు । చింతించుచునుశంకరా ॥ ౨౪॥ తనకుకులగురువైన
యా । వాశిష్టులనుసకల ఋషివర్యుల । ఘనముగనుబి
లువఁబంచి । వారిపద । కంజములకునుశంకరా ॥ ౨౫॥
పూజించిమ్రొక్కిలేచి । మత్పుణ్యమునమీపదాబ్జములను
పూజింపఁగలిగెననుచుహర్షించె।భూవిభుఁడుశివశంకరా
॥౨౬॥సుతవాంఛగలదుగాన । మీరుమా।హితముగోరిటు
వచ్చినా।కుతుకాబ్ధిదేలినాడ । సత్యమీ।స్తితినమ్ముమనేశం
కరా ॥౨౭॥ అనివేడుచున్నఋషులు । హయమేధ । ము
నుజేయుమట్లైనను । తనయులునుగల్గునీకు । ననినవిని; ద
శరధుడుశివశంకరా ॥౨౮॥ సరయుతీరమునందున। మఖ
వాటి । చాలగట్టించుమనుచు।త్వరితముగసెలవిచ్చిన।మం
త్రిలం।దఱువినిరిశివశంకరా ॥౨౯॥అంతఃపురంబునకును।
జనితనము ।కాంతలనుజేరబిలచి। సంతసంబలరగానృ।యు
వ్విభుఁడు। మంతనంబునశంకరా ॥౩౦ ॥ తనయులునుగల్గ
టకును।హయమేధ। మునుసేయఁబూనినాను । యనిదెల్పి
వచ్చుచుండ । సూతుడప్పుడ। నియెఘనముగశంకరా॥౩౧॥
వినుమకస్యపహోతుౕడై। విలసిల్లు। మునిఋష్యశృంగునిపు
డు । మనమలరబిలచిపుత్ర।కామేష్టి । నొనరింపుడనెశంక
రా ॥౩౨॥ ఉదితార్కతేజులైన। సుతులునీ। కుదయించు
మదిననమ్ము సదయుడౌరోమపాదు।నెలవునకు । జనువేగ
మునశంకరా ॥౩౩॥ వనజసంభవపుత్రుడౌ । సనకుడును।

మానిపుంగవులకెల్లను । వినుపించెనొక్కకథను । మీరిపు
డు ।వినుముడెల్పెదశంకరా ॥౩౪॥ ఘనుడంగభూపాలుఁ
డొ।రోమపా। దునిరాజ్యమునవృష్టిలే। కనుఘనంబైనక్షా
మ । మొదవినను । ఘనభుజుఁడుశివశంకరా॥౩౫॥ మంత్రి
వర్యులకుఁజెప్పి । తనపురికి । మఱిఋష్యశృంగుఁదెచ్చు।
కాంతలనుబూచిమీరు । వేగమునికాంతుదెమ్మనెశంకరా॥
౩౬ ॥ సమ్మతిగదలిఁవేశ్యా । సుందరులు। యమ్మునీంద్రుని
నెలవుశే।ఘమ్ముగాఁజొచ్చియందు। మధురగా। నమ్మఁజేసి
రిశంకరా ॥౩౭॥ మొలకసవ్వులుగులుకగా। కలరవం। బు
లకుహర్షించివారాని । విలసితంబగుబుషులని । పూజిం
చి। వినుతించెశివశంకరా ॥ ౩౮ ॥ ఈమృదుస్వరములయి
న । నిగమంబు । లేవానిమీకుఁజెప్పె । నేమిమ్ముఁగూడిచ
దువు । కొందునసె । నిక్కంబుగనుశంకరా ॥ ౩౯ ॥ శృం
గారవల్కలములు। యేనగ।శృంగములదెచ్చినారు।శృంగ
యుగ్మముమీకును । నాకేక । శృంగమేననిశంకరా ॥౪౦॥
మీసఖ్యమొనరింతును । నన్నుకృపఁజేసిబోవుండనగను ।
యాసఖులుగొఁగలించి । క్రీడించి।రతిరయంబునశంకరా॥
౪౧॥ అంగదేశంబునకును । యాఋష్య। శృంగుబిలుచుక
రాగనే। పొంగివర్షముగురిసెను । నంతనా । భూపాలుఁ
డునుశంకరా ॥ ౪౨ ॥ ఎదురుగావచ్చిమునికి। యర్ఘ్యాది।
విధులసత్పూజలిచ్చి । ముదముతోతనపుత్రియా । శాంత

యనుసుదతినప్పుడుశంకరా ॥౪౩॥ ఇచ్చివైవాహికంబు।
జేసితా । నిచ్చెమణిభూషణములు । సచ్చరిత్రులటంచును।
గేహమున। మెచ్చిరిలిపెనుశంకరా ॥౪౪॥ ఘనునిఋష్య
శృంగునిగొనివచ్చి। యనుపుత్రకామేష్టిని। నొనరజేయిం
చుమనిన।దశరథుం।డును వేగమునశంకరా ॥౪౫॥ సంతసం
బలరగాను । యంగదే । శంబునకు వెడలివచ్చె। నంతలో
సోమపాద।మహారాజు । నతిరయంబునశంకరా ॥౪౬॥ ఎ
దురుగావచ్చిపత్రి। రథునితన ।సదనంబునకుదెచ్చియు।
ముదముమీఱంగనుండె వం।తటపత్రిరథుండనిదె శివశంక
రా ॥౪౭॥ మీయల్లురనుకూతుర । న్మాపురికి। మేదినీశ్వర
బంపవే। సేయవలెహయమేధమ । నత్రిరథునునే।శీఘ్రము
నశివశంకరా ॥ ౪౮ ॥ అనినదానాలకించి । తనకూతు।
రనుయల్లురనుబంపఁగా । నినకులుండు మోదమంది। వారి
వోండ్రొనివచ్చిశివశంకరా ॥ ౪౯ ॥ ఆసనార్ఘ్యాదివి
ధుల। పూజించి । వాసవార్చితుండైయా । వాసిష్ఠముని
నిఁజూచి। పలికెనవ్వసుధీశుఁడునుశంకరా ॥౫౦॥సరయుతీ
రంబునందు।మఖవాటి। శాస్త్రసమ్మతముగాను।సరగునను
గట్టింపుము।మణిహేమ।సమధికంబుగశంకరా॥ ౫౧॥ వా
రివారికినిఁదగిన।పనులిసీ।వేఱువేఱుగఁజెప్పియు। నారూఢ
పరచుమనగ । ముదమంది। యవ్వశిష్టుఁడుశంకరా ॥౫౨॥
యాగాహారవస్తుసమితి। దేవఋషి । యోగ్యమైప్రబలం

బుగా। వేగనోనగూర్పుమనగ । మంత్రులతో । వేడుకలరఁ
గశంకరా ॥ ౫౩ ॥ ధనధాన్యయుతపదార్థ। మునుస్వ
నణ । మునభూషణాంబరములు । నినమండలమునారయఁ
గా । జేచెణభూ। జనహర్షణముగశంకరా॥ ౫౪॥ చప్పన్న
దేశములను।గల్గుభూ । జనములనుజనవరులను। రప్పించుఁ
డనమంత్రులు।ముదమంది । రప్పుడునుశివశంకరా॥ ౫౫ ॥
అంగవంగకళింగకా । శ్మీరాది । యవనీంద్రులకు। దెల్పఁ
గా । పొంగికట్నములెత్తుక । వచ్చిరా । భూధవులుశివ
శంకరా ॥౫౬॥ అంతటనుపజ్త్రిరథుఁడు । మఖయోగ్య।
మైనహయమునుదెచ్చియు । వింతబంగారుపట్ట।ముఖము
నను । బంత్తిగట్టెశంకరా ॥౫౭ ॥ బిరుదుగద్యములువ్రా
సి। సంరక్ష । కొలకువీరులజేసియా । హరికిబూజించి
విడచి । రవియుస । త్వరగతినిశివశంకరా ॥ ౫౮॥ ప్రా
గాదిదేశములను।చరియించి। రాగసంమ్మోదమునను।యా
గంబుసేయుటకును । బూనెన । య్యవనిపాలుఁడుశంక
రా॥ ౫౯ ॥ ఘనుఁడుఋష్యశృంగుఁడు। మొదలైన।ముని
వర్యులకుమ్రొక్కియు।ఘనతరానందమైన। సవనంబు।నో
నరింపుమనశంకరా ॥౬౦ ॥ ఆమాటలాలకించి । మునులె
ల్ల।యాగవాటంబుజేరి । హోమమునుసల్పుటకును।కుండ
ములు । నేమించ్చిరటుశంకరా ॥౬౧॥ సలిపితకార్త్రిదులకు
ను। హవ్యములు। చాలనపిండంచెమటి యు। అలరువానలు

గురిసెను । యజ్ఞమున । నతిముదంబునశంకరా ॥ ౧౨ ॥
ఘృతసూపపాయసముల । దధిభక్ష్య । వితతులనుచోష్య
ములను । సతతమునువిప్రాదులు। దనిసిరట । సవనమున
శివశంకరా ॥౧౩॥ అంతటనుయాజకులకు। ప్రాగ్దేశ।మ
వనిపాలుండొసగియు । సంతతముఋత్విజులకు । యా
మ్యదే।శంబొసఁగెశివశంకరా॥ ౧౪॥ అపరదిగ్దేశమంత।
నొసఁగెన । వ్యోడసదస్యులకునృపతి ।కృపతోడనయ్యో
ధ్యయు । దక్కృత । క్కీనరాజ్యములుశంకరా॥౧౫॥భూ
సురులకిచ్చెనంత । నవ్విప్ర । పుంగవులురాజుకనిరి। యో
సూర్యవంశాగ్రణి।మాకునీ । యుర్వేలనెశంకరా॥౧౬॥
అవనికిందగుక్రయముమా । కిచ్చినీ । వారయగనేలుమని
న। యవనీంద్రుఁడట్లఁజేసె । సురవరులు । హర్షమందిరి
శంకరా ॥౧౭॥ గురిసెసుమవర్షమప్పుడు । దుందుభులు।
మొరసెమింటనువేడ్కతో । ధరణీశుఁడాఋష్యశృం ।
గునిజూచి । పరమభక్తితోశంకరా ॥౧౮॥ పుత్రకామేష్టి
సేయుఁ । దగుననఁగ । భూసురాగ్రణులఁజూచి । ధాత్రీ
శుఁడానందము । తోసల్పె ! చిత్రంబుగనుశంకరా ॥౧౯ ॥
రావణాసురునిభాధ । కోర్వకను । దేవవర్గంబెల్లను।భా
వించిదలిఁరంత । యాబ్రహ్మదేవుఁగన్గొనెశంకరా॥౨౦॥
పరమేష్టికినిమ్రొక్కియు ।పఙ్క్తికం । ధరుచెయ్వులుబ
ల్కియు । సరగుననురక్షింపవే । యనగవిని।జలజగర్భుఁ

ప్రథమశతకము.

డుశంకరా ॥ ౨౧ ॥ నరులచేగానివాఁడు । మృతిబొంద ।
డొరులచేననియుమనమా । సరసిజాక్షునినుతింపా । కరు
ణించు । త్వరితముగనిదెశంకరా ॥ ౨౨ ॥ అనిపల్కనవస
రమున । వైకుంఠు । డండజమునెక్కివేగ । మునను ప్రత్య
క్షమైన । దేవతలుమ్రొక్కినిల్చిరిశంకరా ॥ ౩౨ ॥ సరసిజా
క్షరమాపతే । గజరక్ష । సజ్జనావనధీమతే । పరమపురుష
జగత్పతే । కృపఁజూడు । భవహరాయనిశంకరా ॥ ౨౪ ॥
దేవదేవజనార్దనా । వైకుంఠ । కావుకావుమువామనా ।
రావణాసురునిద్రుంచి । మము వేగ । రక్షించుమనశంకరా ॥
౨౫ ॥ ఆమాటలాలకించి । అచ్యుతుం । డమరులకునిట్లనియె
ను । భూమిపతిదశరథునకు । సుతుఁడనై । బుట్టెదనుశివ
శంకరా ॥ ౨౬ ॥ దనుజేంద్రుమస్తకములు । ధరఁగూల్చి । త
గఁబ్రోతుమిమ్మునంత । గనుకస్వస్థానములకు । కదలు
డిక । ఘనశుభంబౌశంకరా ॥ ౨౭ ॥ ఘనమైనమీకళలచే ।
భూలోక । మునను వానరులుగాఁగ । మొనసిజన్మించుడను
చు । జెప్పఁగా । వినిసురలుశివశంకరా ॥ ౨౮ ॥ వారివారి
నెలవుల । కరిగిదు । ర్వారగతిజనియించిరి । కోటివానరభ
ల్లుక । తనువులను । మీరినిల్చిరిశంకరా ॥ ౨౯ ॥ ఘనుఁడైన
పఙ్క్తిరథుఁడు । యధ్వరం । బునుపూర్తిసేయుసమయ । ము
నబ్రాహ్మణాకృతిగను । నగ్నిసం । మ్మోదమునశివశంక
రా ॥ ౩౦ ॥ పాయసంబొసఁగనృపతి । గ్రహియించి । బం

గారుపాత్రతోడ । తోయజాక్షునినుతించి । సతులకిడె ।
తూర్ణముగశివశంకరా ॥౮౧॥ సగముకౌసల్యకొసగి । స
గములో । సగమునిడెనుసుమిత్రకు । మిగిలియుండినసగ
ములో । కైకకును। సగమిచ్చెశివశంకరా ॥౮౨॥ ఇచ్చెము
రలసుమిత్రకు । శేషమున్ముచ్చికతోవారలప్పుడు। పుచ్చు
కునిభక్తిచేత । జనిరంతిపురమునకుశివశంకరా ॥౮౩॥
మునివరులుదశరథేశు । దీవించి। జనిరాశ్రమస్థలులకు। ఘ
నమైనరాజవరులు। మర్యాదలనుజెందిరిటశంకరా ॥౮౪॥
కౌసల్యయాసుమిత్ర। కైకయును । గర్భంబువాల్చిరప్పు
డు । మాసముల్గ్రహించుచుండగా । గమనములు। మంద
మయ్యెనుశంకరా॥౮౫॥ బలుపెక్కెకౌనులప్పుడు। చూడ
బహు। నలుపెక్కెచూచుకములు। తెలుపమరెచెక్కుల
కును । యలసటలు । బలమయ్యెనటుశంకరా ॥౮౬॥ ప
టుతరంబౌగర్భముల్ । వృద్ధినొంది। ప్రసవావసరమునం
దు । కుటిలకుంతలులుగర్భ । భరముచే । కొఱఁగిరిశివ
శంకరా ॥౮౭॥ వసరంగచైత్రశుద్ధ । నవమిపున । ర్వసు
సౌమ్యవాసరమున । ఘనమైనకర్కాటక । లగ్నమున ।
కౌసల్యకును శంకరా ॥౮౮॥ పదునాల్గులోకములును ।
కుక్షులో। పలగల్గుపద్మనాభుఁ। డుదయించెరాముఁడనగ।
దేవతలుముదమంద శివశంకరా ॥౮౯॥ సుమవృష్టిగురిసె
వార్ధుల । లుప్పొంగె । చోద్యముగగగనమంటె । కమల

కల్హారములచే | గొలనులును | విమలంబులై శంకరా ॥౯౦॥
సర్వసస్యాభివృద్ధి | గానొప్పె | నుర్విపుష్పాశయంబు |
సర్వభూజములకొదవె | సొంపమ్యొ | జగమెల్లశివశంక
రా ॥౯౧॥ గురువాసరంబుదశమి | పుష్యమిని | వరమీన
లగ్నంబున | భరతుఁడుదయించెనపుడు | కైకకును | హ
రియంశమునశంకరా ॥౯౨॥ కవివారమేకాదశి | యాశ్లే
ష | కటకలగ్నంబందున | సువిచారముగసుమిత్రా | దేవి
కే | శవువంశమునశంకరా ॥౯౩॥ కనెలక్ష్మణస్వామిని | శ
త్రుఘ్నుఁడనుకుమారునిదశరథుం|డును వేడ్క—పుత్రోత్సవం
బొనరించె | జననుశంబుగశంకరా ॥౯౪| ఆడిరిరంభాదు
లు | దివినుండి | పాడిరిగంధర్వులు | గూడెరాష్ట్రజనంబు
లు | మనమునతి | వేడుకలరఁగశంకరా ॥౯౫॥ గరుడులు
సుకింపురుషులు | సంతోష | భరితులగుచునుసాధ్యకి | న్న
రులుచారణులువిద్యా | ధరులుయా ' నందమందిరిశంక
రా ॥౯౬॥ ధరణిపతిభూసురులకు | బహుదాన | ధర్మం
బులర్వారిగా | పరహితార్థముగనొసఁగె | నిజవంశ|
భద్రకరముగ శంకరా ॥౯౭॥ అంతనబాలకులకు | బ్ర
హ్మసుతు | డటునామకరణంబులు | సంతోషభరితుఁడగు
చు | నొనరించె | సరగుననుశివశంకరా ॥౯౮॥ అనిశ సం
ము దెల్పగాను | యభిమన్యు | తనయుఁడతిహర్షమునను |
విని మోదముప్పతిల్ల | వివరించె | విప్రవరునితో శంకరా ॥

౯౯॥ అనఘసత్వాణ్యామైన । నవలివ్య ! త్తాంతంబుయోగి చంద్ర । ఘనదయాసాంద్రమాకు । దెల్పుమా । యనిను తించెనుశంకరా ॥౧౦౦॥ వనజాప్తయేణాంకపా । వక నేత్ర । వనజభవనుతగౌరిహ్రు । ద్వనజభాస్కరయీశ రా । యనచునిను । వినుతిజేతునుశంకరా ॥౧౦౧॥ ఇది యశ్రీకాత్యాయనీ । శంకరుల । పదపద్మసేవ్యుడైన । సదయుడౌమహాదేవుడౌ । కవిరచిత । ప్రథమశతక ముశంకరా ॥౧౦౨॥

శంకరనామము ప్రథమశతకము సమాప్తము*

ద్వితీయశతకప్రారంభము.

శ్లో॥ శంకరస్యచరితాకథామృతమ్ । చంద్రశేఖరగుణానుకీర్తనమ్ । నీలకంఠతవపాదసేవనమ్ । సంభవంత్తుమమజన్మజన్మని॥

శ్రీవరార్చితవృషాంక। శశిధరా। శ్రితభక్తకల్పభూజా । భావజాంతకభవహర । విబుధనుత। పాలించుశివశంకరా ॥౧॥ అవధరింపుముపరీక్షు । న్నరపతికి ।నని మొశుకయోగిచంద్రుడ । డవనీశుడౌ జనకుడు । యజ్ఞమున। కారంభమునశంకరా ॥౨॥ చాలుగాదున్నప్పుడు । నాగేటి । చాలుననుమందసంబు । లీలగాన్పించెనందు। జూచిరాక ।నీలవేణిని శంకరా ॥౩॥ జనకుండుగొనివచ్చియు । సీతన్న। యనిపేరుబెట్టిపిలచె । మనుకులేశుడుదశరథుం। డునుసుతుల । గనిమోదమునశంకరా ॥౪॥ అత్యంతాభ్యాసములును । సేయించి । రంతటనుసకలవిద్యా । ధ్యక్షులై చెలువందగా । పఙ్క్తిరథు । డప్పుడునుశివశంకరా॥౫॥ తడయకనునతివేడ్కతో । కొడుకులకు । వడుగులను సేసెనంత । జడతలేకాగమములు । నేర్చిరా । బుడుతవారలుశంకరా ॥౬॥ ఇటులసుఖగోష్ఠినుండ । కౌశికుం । డిచ్ఛావిహారంబుగా । నిటలాక్షుసన్నిభుండు। వచ్చెయవ। నీంద్రుసభకునుశంకరా ॥౭॥ మెచ్చియాపఙ్క్తిరథుడు ।

నెదురుగా । వచ్చివినయంబుతోను । సచ్చరిత్రుని దెచ్చి
యు । పూజించి । సత్కరించెనుశంకరా ॥౮॥ దేవమీరి
టవచ్చుట । మద్గృహము । పావనంబయ్యెనీకు। సేవచే
నాజన్మము ।సుకృతంబు। నెంచెనిటుశివశంకరా॥౯॥ఏకార్య
మునవచ్చినా । రయ్యనా । కాకార్యమెఱుగించవె। ప్రా
కటంబుగఁజేసెద । ననగవిని । యాకౌశికుఁడుశంకరా॥
౧౦॥ యాగమేనొనరించగా । దనుజులతి । వేగంబెజను
దెంచిదు । భాగుగ్రైరుధిరమాంస । ములునింపి । సాగ
నివ్వరుశంకరా ॥౧౧॥ రామలక్ష్మణులఁబంపు । మావెం
ట । రాక్షసావళినిగూల్చి । ప్రేమతోమేలుగాంచి । వ
చ్చెదరు । భూమీశయనెశంకరా ॥౧౨॥ మదిఝల్లుమనఁ
గనృపతి । మూర్ఛిల్లి । గదిశిగద్గదకంఠుడై । సదమ
లాత్మమతేమి । యిటుబల్క । జనునెమీకనెశంకరా॥
౧౩॥ బాలులసురులగెల్వఁగా । నోపుదురె । పటుశ
రాసనతూణముల్ । కేలధరియింపలేరు । తల్లులను ;
చాలవిడువరుశంకరా ॥౧౪॥ సమరకర్కశులువారు ।
బాలకులు ।క్రమముగనునోర్వలేరు । అసురారులను గె
ల్చెద । క్రతురక్షణముసేయనసెశంకరా ॥ ౧౫ ॥ రా
క్షసులఁబరిమార్చను । రవికులా । ధృత్యసీవరపుత్రు
లు । అక్షీణశౌర్యులైన । శ్రీరామ । లక్ష్మణులశివశంక
రా ॥౧౬॥ సామాన్యులనుచునీవు । మదిలోన ।సంశయిం

చకబంప్రమా । కామించి వేఁడినట్టి । పనిదీర్చఁ । గలని
బొంకెదుశంకరా ॥౧౭॥ ఏమిశేయుదునింకను । వీరినే । నె
ట్లుబంపుదుమానిపో । రామినిష్టురవాక్యముల్ । వచియిం
చె । క్షేమమేదిటశంకరా ॥౧౮॥ తనయులనువిడచియుం
డ । జాలనేం । తయుక్కృపాదృష్టితోడ । వినుమునేవచ్చె
దనగా । కోపమున । ననియెరాజుతోశంకరా ॥౧౯॥ ఇ
నవంశభవులన్నతం । బాడరని । మునువిందుదెలసెనిప్రుడు।
ఘనమయ్యెమీసత్యము । చాలుచా । లనచుబలికియుశంక
రా ॥౨౦॥ పోయివచ్చెదనటంచు । బల్కఁగా । భువితల్ల
డిల్లైనపుడు । ధీయుతుండావసిష్ఠు । నృపతితో । తెలియఁ
జెప్పెనుశంకరా ॥౨౧॥ రామలక్ష్మణులఁబిలచి । మునివెం
ట । రయమునను బంపుమనఁగా । భూమీశుఁడపుడువారి।
నొసగెవి । శ్వామిత్రునకుశంకరా ॥౨౨॥ గాధినందనుఁ
డువారి । గొనుచుస । మ్మోదమునసరయూనది । సాద
రంబుగఁగ్రమించ్చి । ముప్వురును ! యాదరినిగనశంకరా॥
౨౩॥ నిష్టచేమునివరుండు । వారికియ । బీష్టమంత్రంబులె
ల్ల । శిష్టమతియుపదేశము । జేసిస । ద్గోష్టినుండిరిశంక
రా ॥౨౪॥ తనయాశ్రమమునరామ । లక్ష్మణుల । ఘన
ముగాజేచుఁటతరిని । కనుగొనియెనాతాటకి । మృత్యురీ ।
తినిన్నృపతులనుశంకరా ॥౨౫॥ సరగునను బరిమాచిఁయు।
మారీచు । వరగర్వయుతుసుబాహు । దురమునను సిగ్ర

హించి । బోచెశ్రీ । కరులుయాగముశంకరా ॥౨౬॥ స
వనాంతమునగోమతి । నవబృథ । స్నానంబులాచరించి
నవమృదూక్తులనుతించె । మానియా । నవవయస్కులశం
కరా ॥౨౭॥ నయమొప్పమిధిలేశుని । సవనంబు । నకును
బోవలెజూడను । రయముతోశివునిధనవు । యున్నదిక ।
రమ్మనెనునటుశంకరా ॥౨౮॥ దానిద్రుంచిననృపునకు ।మి
ధిలేశు । తనుజాతలభియించును । పూనికయుగావించె
ను । నదిమహా । ద్భుతమునెంచగశంకరా ॥౨౯॥ అనిరా
జసుతులంగొనుచు । మిధిలకును । జనుచుండుసమయము
నను । మునిశాపమునుగాంచిన । హల్యని । మ్మగబోవు
మనెశంకరా ॥౩౦॥ తనపాదరజముతోన । యోషామ ।
ణినిజేసెయటనహల్య । వినుతిసైకొనినంతట । మిధిలకు
ను । జనిరి । మువ్వురుశంకరా ॥౩౧॥ ఘనులురాజులుము
న్నుగా । జేరిరటు । కౌశికాదులనుజూచి । జనకుండెదు
రుగవచ్చియు । మునిశేఖ । రునినుతించెనుశంకరా ॥౩౨॥
సుకుమారులీపార్థివుల్ । యేనృపా । లకునినందనులిర్వు
రు । ప్రకటకళ్యాణగుణులు । దెల్పుమ । ట్యకలంకయన
శంకరా ॥౩౩॥ దశరధాధిపునిసుతులు । వీరలు । ద్ధండరి
పుభేదయుతులు । శశినిభాననులుయశులు । సకలముని ।
సన్నుతుశివశంకరా ॥౩౪॥ సవనసంరక్షకొఱకు । వీరిని ।
స్వంశయంబుగదెచ్చితి । అవిచారియాతాటకిన్ । ద్రుం

చినా । సవనమునుశివశంకరా ॥౩౫॥ రక్షించియాహల్య
కు । భర్తృపొం । దక్షిణముగ్గొనచెఁ । వీక్షించువిరిబల
ము । యనవుడును । వేడ్కతోశివశంకరా ॥౩౬॥ వారల
నుసత్కరించి । మఱునాడు । ధీరుఁడై రాజవరుల । కూ
రిమితోసభఁజేరిచి ।తమభటుల ।జేరరమ్మనిశంకరా ॥౩౭॥
హరువిల్లుదెమ్మిచటికి । యనగవా । రధికసత్వసమగ్రులు।
విరివిగనుమున్నూటికి । దెచ్చియుం । చిరిదానిశివశంక
రా ॥౩౮॥ దాదులనబిలచిధరణీ । తనయకును । తగున
లంకారములును । మోదమలరఁగజేసియు । దెమ్మనఁగ।
ముదితలప్పుడుశంకరా ॥౩౯॥ ఘనభూషణాంబరములు।
భూమిజకు । మనమలరనొసఁగసభకు । వినయమునతోడి
తేగ । భూధవుల । గనుచునుండెనుశంకరా ॥౪౦॥ అంగ
దేశాధీశుఁడు । యావింటి । చెంగటికివచ్చిచూచి । పొం
గికదిలించలేక । నటుజనెను। భంగపడిశివశంకరా ॥౪౧॥
ద్రవిడదేశాధీశుఁడు । కార్ముకము । దాపునకురాఁబెఱచి
యు । నవయవంబులువణకఁగా । దిగులొంది । సనలజ
నియెనుశంకరా ॥౪౨॥ కొంకణాధిపుఁడువ[illegible] । బాలిక
ను । గోరివిల్లెత్తలేక । గొంకినేలనుజూచుచు[illegible]గె ।
నల్వంకలకుశివశంకరా ॥౪౩॥ మాళవాధీశుఁడప్డు । [illegible]ల్లున
వ । లీలవిఱుతునటంచును । చాలనెక్కుడజాలక । నుక్కు
నెడి । సరగుననుజనెశంకరా ।౪౪॥ చోళబబ్బరకళింగ।

కాశ్మీర । శూరసేనాంధ్రపతులు । బాళితోఁ కాంభోజులు
గాంచినాం । దోళించిరటుశంకరా ॥ ౪౫॥ విల్లువిఱచెద
మనుచును । మదిలోన । వేడుకలరఁగవచ్చినా । బల్లిదు
లుభంగమొంది । పరిభవము । పాలైరిశివశంకరా ॥౪౬॥
అంతవిశ్వామిత్రుఁడు । శ్రీరాము । నాంతర్యమునుదెలిసి
యు । కంతుసంహారుచాపము । ద్రుంచుశ్రీ । కాంత్తసి
వనెశంకరా ॥౪౭॥ వినిధనువుతనకేలను । నెక్కిడెను ।
జననాధులకునుప్రీడా । మనమునను బెనఁగొనగను । పెళ్లు
మన । దునిమెనడిమికిశంకరా ॥౪౮॥ భూపుత్రికేలపుష్ప ।
మాలికను । భూపనందనునిమెడను । దీపించఁగావైచియు ।
వరియించె । దివిజులలరఁగశంకరా ॥౪౯॥ కురిసెసుమ
వర్షంబులు । దివినుండి । మొరసెదుందుభివాద్యముల్
పరమప్రీతినిజనకుదు । శ్రీరాము । భక్తియుతముగశంక
రా ॥౫౦॥ కౌఁగలించియుప్రేమతో । లక్ష్మణుని । గాధి
తనయునిదోట్కొని । జాగుసేయకవిడిదికి । గొనిపోయె
సంభ్రమంబునశంకరా ॥౫౧॥ తనపురోహితుఁడహల్యా
నందనుని । గనివివాహముహూర్తము । వినయమునదెల్పు
మనఁగా । మంచిదని । మునివరులుశివశంకరా ॥ ౫౨ ॥
చంద్రతారాబలముల । చేతపం । చకరహితమైయొప్పి
న । పొందుగాలగ్నమొకటి । జూచెనిం । పొందుగాశివశం
కరా ॥౫౩॥ జనకునకుఁదెల్పగానె । ముదమంది । సరిగా

...ఖలు । ఘనవక్త్రంబు వెలయ । దశరథే । శు
...వ్రాసెను శంకరా ॥౫౪॥ శ్రీమత్సమస్తగుణసం । ప
న్నులై । చెన్నొందు దశరథునకు । భూమీశు డా జనకుఁ
డు । సాష్టాంగ । ములు జేసి శివశంకరా ॥౫౫॥ ఇచట మే
మెల్ల శుభము । మీశుభము । లేమరక వ్రాసి పంపు । సకల
సమస్థైర్యయనచు । వక్త్రము । నమర వ్రాసియు శంక
రా ॥౫౬॥ మునివెంటనీనందనుల్ । వచ్చియును । మొన
సి తాటకిని ద్రుంచి । ఘనమిథిలకొచ్చి హరుని । కార్ముకము
మనుముటాదిగ శంకరా ॥౫౭॥ విశదముగ వ్రాయించియు ।
చారులకు । వేడ్క నొసగిన వారలు । దశరథుని పురికి వచ్చి । శు
భ లేఖ । తగనివ్వగను శంకరా ॥౫౮॥ ఘనమైన శుభ పత్ర
ము । జదువ్వకొని । కడు వేడ్క నిజ పత్నులు । కును దెల్పె
గురుని తోడ । వినుపించె । గుణుతుగా శివశంకరా ॥౫౯॥
తెలిపెనీవృత్తాంతము । తనదు చా । రులతోడ మన పురంబు
విలసిల్లునటుల శృంగా । రించుమని । వేగ దెల్పిన శంకరా ॥
౬౦ ॥ వారలట్లొనరించిరి । దశరథుని । వరసుతులు నిజ
భార్యలా । ధీరగుణుడు వసిష్ఠుతో । బంధులతో । గౌర
వంబున శంకరా ॥౬౧॥ వారణంబులు రథములు । తురగ
ముల్ । భూరిజవము నుగ్గిన । వీరభటవర్గంబులు । గొ
ల్వగను । వెడలెనక్కడ శంకరా ॥౬౨॥ జనక భూపతి చా
రులం । బిలుపించి । మన పట్టణంబింతకు । ఘనముగను

శృంగారము । సేయుమన। గనువారుశివశంకరా ॥౬౩॥
బంగారుకలశములునా । మహాడీల । రంగుగాజేచిఁ౽మి
గులా । శృంగారమొనరించ్చియు । పన్నీరు । జిల్కిర
క్కుడశంకరా ॥౬౪॥ రమణీయమైవెలసిన । రత్నతో ।
రణములునుగట్టివేగ । కమనీయమౌక్తికములు । ముగ్గు
లును! గాఁబెట్టిరిశంకరా॥౬౫॥ కదళికాస్తంభయుతము
స్ఫురితమౌ । చదలేటిసదనహితము । విధునిమించినపంది
రుల్ । వేసిరటు । విభవంబుతోశంకరా ॥౬౬॥ ఈరీతిచి
త్రగతుల । శృంగార । మెలమితోడుతసేయఁగా । నా
రూఢకృత్యుఁడగుచు । నుండెన । య్యావనిపాలుఁడుశంక
రా ॥౬౭॥ అంతటనుపంక్తిరథుఁడు । రాగబల్ । సంత
సంబునజనకుఁడు । వింతజనములతోడను । నెదురుజనె ।
నిందుకులుఁడునుశంకరా ॥౬౮॥ ఘనముగనుసత్కరించి ।
వారిదో । డ్కొనివచ్చివిడుదులందు। నునిచెవిశ్వామిత్రుఁ
డు । రామలక్ష్మణులదోడ్కొనిశంకరా॥౬౯॥ వచ్చియా
దశరథునకు । వేడ్కతో । నిచ్చినముదముజెంది । స
చ్చరిత్రుఁడుపుత్రులు। బూచెబల్ । మచ్చికతోశివశంకరా॥
౭౦॥ జనకుడటుదశరథునితో । ననిమెనా । తనయ ।
భూసుతనుశ్రీరా । మునకుయూర్మిళనువేడ్క । లక్ష్మణు
నకునునొసంగెదశంకరా ॥౭౧॥ భరతశత్రుఘ్నులకును ।
నీముసో । దరపుత్రికలమాళవి । కరమొప్పశ్రుతకీర్తుల ।

నొసగుమన । గామంచిదనె శంకరా ॥౨౨॥ మిధిలేశుఁ
డునుగృహంబు । నకుజనియు । ముదమొప్పవరపూజకు ।
బుధులరమ్మనికట్నముల్ । జేకొనియు । సదమలాత్ముఁడు
శంకరా ॥౨౩॥ ఘనవాద్యములతోడను । జనిరాజ । తన
యులకు । వరపూజలు । వినయమొప్పఁగ జేసివా । రల
నుదో । డ్కొనివచ్చెశివశంకరా ॥౨౪॥ తొలిబువ్వముల
వారిని । వివిధాన్న । ములనుసత్కారములును । సలిపి
విడుదులకనుపగా । జనివారు । సరగుననుశివశంకరా ॥౨౫॥
శయనించిసుఖసుప్తులై । మఱునాడు । నియమముననిగ
మవిధిని । నయగుణులుయాహ్నికములు । దీర్చిరటు ।
రయముననుశివశంకరా ॥౨౬॥ రామలక్ష్మణభరతశ । త్రు
ఘ్నులకు । కోమలాంగులుధవళముల్ । వేమారుతెగఁబా
డుచు । తలలంటి । వేడుకమ్యెనుశంకరా ॥౨౭॥ స్నాత
కవ్రతములెల్ల । భూసురులు । నీతితో జేయించఁగా ।
ఖ్యాతితోదానములును । నొసగిరటు । భూతలేశులుశంక
రా ॥౨౮॥ మంగళస్నానములును । సలిపిసా । రంగనే
త్రులకప్పుడు । పొంగుచునుమరునిచికిలి । బాణముల ।
నంగజేసిరిశంకరా ॥౨౯॥ నవచతుర్విధమొప్పగా । కాంతి
చె । న్నలరుసాలంకారము । నవచంచలాభమూర్తు । లన
నొప్పె । నారీమణులుశంకరా ॥౩౦॥ మదనమోహనవికా
స । మగుకళా । మహిమచేఁబెంపొందియు । విధుజితా

నన రేఖచే । నృపహృదయ । మథనమందెనుశంకరా ॥
౮౧॥ కవిప్రస్తోహితగాయకా । ద్యఖిలభూ । ధవసమేత
ముగనున్నప్రుడు । సవినయంబుగఁ బెండ్లికి । బిలచెనా । ర
విపంశజులశంకరా॥౮౨॥ ఘనుమైన రాజసుతుల । నెక్కిం
చు । కునిగజేంద్రనులమీద । మునులతోఁ దరలివచ్చి । ర
ఖిలజన । మునుసంతసిలశంకరా ॥౮౩॥ వారణంబులుడిగ్గి
రి । నృపవరుహ । జారుమధ్య స్థలమున । మీరికైదండగొ
నుచు । లోపలికి । జేరిరందఱుశంకరా ॥౮౪॥ కళ్యాణము
ణి వేదుల । గూచుఁడ । గనువసిష్ఠునియాజ్ఞచే । కళ్యా
ణనిలయులపుడు । నివశించు । గావెలుంగెనుశంకరా ॥
౮౫॥ భూమిజాదులవేడ్కతో । గొని తెచ్చి । పొసగఁ
గూచుఁడబెట్టి । కామినీమణులు బాడి । రటుగౌరి । క
ళ్యాణములఁ శంకరా ॥౮౬॥ ఆగమోక్తంబుగాను । బ్ర
హ్మసుతు । డాశతానందాదులు । బాగుగనుకంకణము
లు । గట్టించె । భానుతేజులుశంకరా ॥౮౭॥ యజ్ఞోపవీత
ములును । ధరియించి । రమరవంద్యులుముదమున । ప్ర
జ్ఞతోమధుపర్కముల్ । గట్టిరటు । పటువిక్రములుశంక
రా ॥౮౮॥ జనకుండుభూమిసుతను । రామునకు । నొన
రవోసగియుమాళవిఁ । ఘనముగసుభరతునకును । నొ
సగెస । జనహితుండటుశంకరా ॥౮౯॥ ఊర్మిళాశ్రుతకీ
ర్తుల । వేడ్కతో । నొసఁగెనాలక్ష్మణునకు । కూర్మిశత్రు

ఘ్నునకును । నృపుడిచ్చె । కోకెలాదిరఁగ శంకరా ॥౯౦॥
శ్రీకరంబుగ మంగళ । సూత్రముల్ । నేకలగ్నంబునందు ।
ప్రకటంబుగఁగట్టిరి । గళములను । శ్రీకరాంగులు శంక
రా ॥౯౧॥ సరసమౌమౌక్తికముల । తలఁబ్రాలు । శిర
ములను బోయునపుడు ।సురకాంత్తలును ముదమున । గాం
చెబల్ । సొంపుగుల్కఁగ శంకరా ॥౯౨॥ వీతిహోత్రా
చణనమ్ము । జేయుంచె । ఖ్యాతిగామౌనీంద్రులు । నీతిస
ప్తపదంబులు । దొక్కించె । నేర్పుమీఱఁగ శంకరా ॥౯౩॥
నిరుపమంబుగ శేషహో । మంబులును । నేర్పుతోనాకబ
లులు । కరమొప్పసలిపిరంత ! వైవాహి । కాంత్రమైశి
వ శంకరా ॥౯౪॥ అల్లురకుకూతులకును । నరణంబు । ల
వనిశ్వరుండొసగెను । కొల్లగాగజతురంగ । రథములె ।
నృపవఁగాను శివశంకరా ॥౯౫॥ కనకాంబరములాదిగ ।
శృంగార । కవితభూషణములిచ్చి । ఘనముగానంపక
ములు । జేసెనా । జననాయకుఁడు శంకరా ॥౯౬॥ కొ
డుకులను కోడండ్రను । పరిజనుల । గూడుకొని దశరథుం
డు । వేడుకతో రాగ పరశు । రాముండు । వేగవచ్చెను
శంకరా ॥౯౭॥ దినానాథకులుఁడు జూచి । గడగడను । వ
ణకభాగఁవరాముఁడు । యినవంశనాతోడనీ । వనిసేయు ।
మనజాలవనె శంకరా ॥౯౮॥ సబలుఁడవుగాపుహమ్ము ।
నీసుతుని । సమరమునకిటుబంపుము । యభవుప్రాచీ

నధనువు । ఖండించె । ననివిందుశివశంకరా ॥౯౯॥ అన
రాముఁడరుదెంచిన । భృగుసూను । డునుహాషణమొం
దిశివుని । ధనువుద్రుంచితివటంచు । వింటినిం । తకుము
న్నుశివశంకరా ॥౧౦౦॥ నాచాపమునుద్రుంచిన । నీశక్తి
జూచెదంచునుచేతికి । జాచియందివ్వగానె । గ్రహియిుం
చె । సత్వమునుశివశంకరా ॥౧౦౧॥ డిల్లచెడిభాగణవుండు
విస్మయస।ముల్లాసములుబెనగఁగా ।ముల్లోకనాథుఁడను
చు।వినుతించె।మోదమునశివశంకరా ॥౧౦౨॥ వనజాక్షుల
క్ష్మీపతే । కృపజూడు । వాసుదేవజగత్పతే । మనమిర్వు
రమువిష్ణుడే ।వాంశజుల । మనిపల్కెశివశంకరా॥౧౦౩॥
మదిసంశయంబుదీరె । శ్రీరామ । నిదెమహేంద్రాద్రికి
పుడు । ముద మొదవబోదుననచు । జనెనుతుణా । మునన
పుడుశివశంకరా ॥౧౦౪॥ ఇనవంశజుండప్పుడు । పరివా
ర । హితసుతామాత్యవరుల । ఘనముగాబంధుజనుల ।
తోడవే । డ్కనుపురికిశివశంకరా ॥౧౦౫॥ వేంచేసిసుర
భూసురా । శీర్వాద । విభవమాత్మనుదలంచి । మించి
యానందవార్ధిఁ । దేలిసుఖి । యుంచిరటుశివశంకరా ॥
౧౦౬॥ అనచుశుకయోగీంద్రుఁడు । శ్రీరామ । జనకజా
కళ్యాణము । వినుపించెనభిమన్యుని । తనయునకు । విబు
ధులలరఁగశంకరా ॥౧౦౭॥ ఈకధనుజదివివ్రాసి । వ
ఠియించి । ప్రాకటంబుగవిన్నను । జేకురునుమోక్షసిరు

లు । సతతంబు । సిద్ధమిదిశివశంకరా ॥౧౦౮॥ వనజభవ
వినుతశంభో । గౌరిహృ । ద్వనజభాస్కరదారుకా । వ
నసంచరణమోహన । వనజారి । వరమకుటశివశంకరా॥
౧౦౯॥ వనజభవవంశభవుఁడ । నైనమంత్రి । వంశవారిధి
చంద్రుఁడ । ఘనుఁడకౌశికగోత్రుఁడ । మహాదేవ । కవి
వరుఁడశివశంకరా॥౧౧౦॥ మహినిసీతారాముల । కళ్యా
ణ । మహితచారిత్రమిపుడు । రహిమీరరచియించితి ।
పార్వతీ । రమణబోధ్రువుముశంకరా ॥౧౧౧॥ ఎందాక
కులశైలము । లెందాక । నేలమిచాతుర్వార్ధులు । నిం
దుజలజాప్తులుండు । నందాక । నిదినిలుచుశివశంకరా ॥
౧౧౨॥ మంగళముపార్వతీశ । జగదీశ । మంగళంబఘవి
నాశ । మంగళముత్రిపురాంతక । నీరుజయ । మంగళ
ముశివశంకరా ॥౧౧౩॥

శంకరనామమునందలిద్వితీయ
శతకముసమాప్తము.

శ్లో॥ కాయేనవాచామనసేంద్రియైర్వా । బుధ్యాత్మనా
వాప్రకృతేస్స్వభావా । త్కరోమియద్యత్సకలంపరస్మై
శ్రీశంకరాయేతిసమర్పయామి॥

శ్రీసాంబసదాశివార్పణమస్తు.